# కరెంట్ అఫైర్స్

**1.** ప్రపంచ ఐటీ కాంగ్రెస్‌ను 2018 ఫిబ్రవరిలో ఎక్కడ నిర్వహించారు?

ఎ) ముంబయి  బి) దిల్లీ  సి) బెంగళూరు  డి) హైదరాబాద్

**2.** దేశంలోనే తొలిసారిగా జాతీయ రైలు, రవాణా విశ్వవిద్యాలయాన్ని (ఎన్ఆర్‌టీయూ) ఎక్కడ ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది?

ఎ) వడోదర  బి) విశాఖపట్నం  సి) వారణాసి  డి) లఖ్‌నవూ

**3.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) ఓబీసీల వర్గీకరణ కోసం రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జి.రోహిణి ఆధ్వర్యంలో కమిషన్‌ను ఏర్పాటు చేశారు.

2) జస్టిస్ జి. రోహిణి కేరళ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి.

ఎ) 1 మాత్రమే సరైంది  బి) 2 మాత్రమే సరైంది

సి) 1, 2 సరైనవే  డి) ఏదీ సరికాదు

**4.** ఏ కవితా సంపుటికి ప్రముఖ తెలుగు రచయిత దేవీప్రియ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు – 2017 గెలుచుకున్నారు?

ఎ) అమ్మ చెట్టు  బి) గాలి రంగు  సి) గరీబు గీతాలు  డి) నీటి పుట్ట

**5.** 'గురుదేవ్ – ఆన్ ది ప్లాట్యూ ఆఫ్ ద పీక్' పుస్తకం ఎవరి జీవిత చరిత్రకు సంబంధించింది?

ఎ) శ్రీశ్రీ రవిశంకర్  బి) జగ్గీ వాసుదేవ్  సి) బాబా రాందేవ్  డి) ప్రభు పదానంద

**6.** ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?

ఎ) బెంగళూరు  బి) హైదరాబాద్  సి) చెన్నై  డి) విశాఖపట్నం

**7.** భారత ఆర్థిక సంఘం (ఐఈఏ) శత వార్షిక సదస్సును 2017 డిసెంబరులో ఎక్కడ నిర్వహించారు?

ఎ) ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం  బి) ఉస్మానియా విశ్వవిద్యాలయం

సి) శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం  డి) కాకతీయ విశ్వవిద్యాలయం

**8.** ప్రపంచ ర్యాపిడ్ చెస్ టైటిల్ – 2017 విజేత?

ఎ) వ్లాదిమిర్ ఫెదోసివ్  బి) విశ్వనాథన్ ఆనంద్

సి) ఇయాన్ నెపోమ్నియాచి  డి) మాగ్నస్ కార్ల్‌సన్

**9.** తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటలూ నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేసే కార్యక్రమం ఏ రోజున ప్రారంభమైంది?

ఎ) 2016, జూన్ 2  బి) 2017, జనవరి 1  సి) 2017, జూన్ 2  డి) 2018, జనవరి 1

**10.** 2018 – 19 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ఎంత మొత్తం అంచనాలతో ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 2018, ఫిబ్రవరి 1న లోక్‌సభలో ప్రవేశపెట్టారు?

ఎ) రూ. 21,42,213 కోట్లు  బి) రూ. 22,42,213 కోట్లు

సి) రూ. 23,42,213 కోట్లు  డి) రూ. 24,42,213 కోట్లు

**11.** 2018 ఫిబ్రవరిలో అండర్ – 19 క్రికెట్ ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించింది?

ఎ) శుభమన్ గిల్ బి) పృథ్వీ షా

సి) అనుకూల్ రాయ్ డి) మన్‌జోత్ కల్రా

**12.** ఫేస్‌బుక్‌లో 2017 సంవత్సరానికి అత్యంత ప్రజాదరణ పొందిన పార్లమెంటేరియన్లుగా నిలిచింది?

ఎ) సుమిత్రా మహాజన్ (లోక్‌సభ), అమిత్ షా (రాజ్యసభ)

బి) నరేంద్ర మోదీ (లోక్‌సభ), సచిన్ తెందూల్కర్ (రాజ్యసభ)

సి) ఎం. తంబిదొరై (లోక్‌సభ), సచిన్ తెందూల్కర్ (రాజ్యసభ)

డి) నరేంద్ర మోదీ (లోక్‌సభ), అమిత్ షా (రాజ్యసభ)

**13.** దేశంలోని అత్యుత్తమ పోలీస్ స్టేషన్లలో హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ ఎన్నో స్థానంలో నిలిచింది?

ఎ) మొదటి బి) రెండో సి) మూడో డి) నాలుగో

**14.** ఇటీవల విడుదలైన కొత్త రూ. 10 నోట్ల వెనక వైపు ఏ కట్టడం చిహ్నం ఉంది?

ఎ) కోణార్క్ సూర్య దేవాలయం బి) సాంచీ స్తూపం

సి) ఎర్రకోట డి) హంపీ రథం

**15.** 2018, జనవరి 20న 24 గంటల వ్యవధిలో ఏ విమానాశ్రయంలో 980 విమానాలు రాకపోకలు సాగించిన ఘటన ప్రపంచ రికార్డు సృష్టించింది?

ఎ) న్యూయార్క్ బి) లండన్ సి) ముంబయి డి) బీజింగ్

**16.** సినిమా హాళ్లలో చలన చిత్రాన్ని ప్రదర్శించడానికి ముందు జాతీయ గీతాలాపనను వినిపించడం తప్పనిసరి కాదని, ఇది ఐచ్ఛికమని సుప్రీంకోర్టు ఏ రోజున వెల్లడించింది?

ఎ) 2018, జనవరి 3 బి) 2018, జనవరి 5 సి) 2018, జనవరి 7 డి) 2018, జనవరి 9

**17.** భారత సంతతి (పీఐఓ) విదేశీ పార్లమెంటేరియన్ల తొలి అంతర్జాతీయ సదస్సును 2018 జనవరిలో ఎక్కడ నిర్వహించారు?

ఎ) ముంబయి బి) కోల్‌కతా సి) దిల్లీ డి) బెంగళూరు

**18.** వరల్డ్ ఎకనామిక్ ఫోరం (WEF) ప్రతిష్ఠాత్మక క్రిస్టల్ అవార్డును 2018 జనవరిలో ఎవరికి ప్రదానం చేసింది?

ఎ) షారుక్ ఖాన్ బి) కేట్ బ్లాంచెట్ సి) ఎల్టన్ జాన్ డి) అందరూ

**19.** పీఎస్ఎల్‌వీ – సీ 40 ని ఇస్రో ఏ రోజు విజయవంతంగా ప్రయోగించింది?

ఎ) 2018, జనవరి 10 బి) 2018, జనవరి 12

సి) 2018, జనవరి 14 డి) 2018, జనవరి 16

**20.** యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుంచి బ్రిటన్ వైదొలిగే బ్రెగ్జిట్ ప్రక్రియకు దేన్ని తుది గడువుగా నిర్ణయించారు?

ఎ) 2018, డిసెంబరు 31 బి) 2019, డిసెంబరు 31

సి) 2020, డిసెంబరు 31 డి) 2021, డిసెంబరు 31

**21.** 2022లో కామన్వెల్త్ క్రీడలను ఎక్కడ నిర్వహించనున్నారు?

ఎ) బర్మింగ్‌హామ్ బి) న్యూయార్క్ సి) బీజింగ్ డి) మాస్కో

**22.** 2017 – 18 ఆర్థిక సర్వే ప్రకారం ప్రస్తుత ఏడాది జీడీపీ వృద్ధి రేటు అంచనా ఎంత?

ఎ) 6.50% బి) 6.75% సి) 7% డి) 7.25%

**23.** అంతర్జాతీయ టీ20 ల్లో రెండు సెంచరీలు చేసిన ఏకైక భారత బ్యాట్స్‌మెన్ ఎవరు?

ఎ) విరాట్ కోహ్లీ  బి) రోహిత్ శర్మ  సి) కె.ఎల్. రాహుల్  డి) సురేష్ రైనా

**24.** 2017, డిసెంబరు 27న జైరాం ఠాకూర్ ఏ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు?

ఎ) ఛత్తీస్‌గఢ్  బి) గుజరాత్  సి) హిమాచల్ ప్రదేశ్  డి) ఉత్తరాఖండ్

**25.** ముమ్మారు తలాక్ పద్ధతిని నేరంగా పరిగణించే బిల్లును లోక్‌సభ మూజువాణి ఓటుతో ఏ రోజున ఆమోదించింది?

ఎ) 2017, డిసెంబరు 22  బి) 2017, డిసెంబరు 24

సి) 2017, డిసెంబరు 26  డి) 2017, డిసెంబరు 28

**26.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన కడక్‌నాథ్ కోడి భౌగోళిక గుర్తింపు వివాదం ఏ రెండు రాష్ట్రాలకు సంబంధించింది?

ఎ) ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ  బి) బిహార్ – ఝార్ఖండ్

సి) ఉత్తర్ ప్రదేశ్ – ఉత్తరాఖండ్  డి) మధ్యప్రదేశ్ – ఛత్తీస్‌గఢ్

**27.** ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన రాకెట్‌గా వార్తల్లో నిలిచిన ఫాల్కన్ హెవీ తొలి ప్రయోగాన్ని 2018, ఫిబ్రవరి 7న ఏ సంస్థ విజయవంతంగా నిర్వహించింది?

ఎ) స్పేస్ వన్  బి) స్పేస్ కింగ్  సి) స్పేస్ డెస్క్  డి) స్పేస్ ఎక్స్

**28.** కర్ణాటకలోని హసన్ జిల్లా శ్రావణ బెళగొళ వింధ్యగిరిపై ఉన్న ఏకశిలామూర్తి బాహుబలి విగ్రహం ఎత్తు?

ఎ) 38.8 అడుగులు  బి) 48.8 అడుగులు  సి) 58.8 అడుగులు  డి) 68.8 అడుగులు

**29.** 'భవిష్యత్‌లో తయారీ సంసిద్ధత' పేరుతో డబ్ల్యూఈఎఫ్ తొలిసారిగా రూపొందించిన ప్రపంచ తయారీ రంగ సూచీలో భారత్ ఎన్నో స్థానంలో నిలిచింది?

ఎ) 15  బి) 20  సి) 25  డి) 30

**30.** వైమానిక దళ యుద్ధ విమానం సుఖోయ్ – 30 ఎంకేఐలో ప్రయాణించిన తొలి మహిళా రక్షణ శాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్ ఏ రోజున చరిత్ర సృష్టించారు?

ఎ) 2018, జనవరి 17  బి) 2018, జనవరి 18

సి) 2018, జనవరి 19  డి) 2018, జనవరి 20

**31.** జాతీయ సాహస బాలల పురస్కారాలు – 2018లో ప్రతిష్ఠాత్మక గీతా చోప్రా పురస్కారాన్ని ఎవరికి మరణానంతరం ప్రకటించారు?

ఎ) నేత్రావతి ఎం. చవాన్  బి) లాల్ చందామా

సి) లౌక్రాక్పమ్ రాజేశ్వరి చాను  డి) అందరూ

**32.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ)గా ఆర్పీ సిసోడియా నియమితులయ్యారు.

2) తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ)గా రజత్ కుమార్ నియమితులయ్యారు.

3) భారత నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా (సీఈసీ)గా ఓం ప్రకాష్ రావత్ నియమితులయ్యారు.

ఎ) 1, 2 మాత్రమే సరైనవి  బి) 2, 3 మాత్రమే సరైనవి

సి) 1, 2, 3 సరైనవే  డి) ఏదీ సరికాదు

**33.** అణ్వాయుధాల నిరోధానికి కృషి చేస్తోన్న ప్రముఖ సంస్థ 'ఆస్ట్రేలియా గ్రూపు (ఏజీ)'లో ఎన్నో సభ్య దేశంగా భారత్‌కు సభ్యత్వం లభించింది?

ఎ) 41  బి) 42  సి) 43  డి) 44

**34.** అంధుల క్రికెట్ ప్రపంచకప్ – 2018 ఫైనల్లో ఏ జట్టుపై భారత్ 2 వికెట్ల తేడాతో విజయం సాధించి, విశ్వవిజేతగా నిలిచింది?

ఎ) ఆస్ట్రేలియా బి) దక్షిణాఫ్రికా సి) శ్రీలంక డి) పాకిస్థాన్

**35.** 2018, జనవరి 23 నుంచి 26 వరకు ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) ఎన్నో వార్షిక సమావేశాలను స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో నిర్వహించారు?

ఎ) 45 బి) 46 సి) 47 డి) 48

**36.** 2018 ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) సమావేశాలను ఏ థీమ్‌తో నిర్వహించారు?

ఎ) మాస్టరింగ్ ద ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్

బి) క్రియేటింగ్ ఎ షేర్డ్ ఫ్యూచర్ ఇన్ ఎ ఫ్రాక్చర్డ్ వరల్డ్

సి) రెస్పాన్సివ్ అండ్ రెస్పాన్సిబుల్ లీడర్‌షిప్

డి) పార్టనరింగ్ ఫర్ సెక్యూరిటీ అండ్ ప్రాస్పరిటీ

**37.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) 2017 నోబెల్ సాహిత్య పురస్కారాన్ని బ్రిటన్ రచయిత కాజువో ఇషిగురి గెలుచుకున్నారు.

2) 'ద రిమెయిన్స్ ఆఫ్ ది డే' నవలకు ఆయనకీ బహుమతి దక్కింది

3) కాజువో ఇషిగురి ప్రముఖ రచనలు: ఎ పేల్ వ్యూ ఆఫ్ హిల్స్, యాన్ ఆర్టిస్ట్ ఆఫ్ ద ఫ్లోటింగ్ వరల్డ్, నెవర్ లెట్ మీ గో, ద బరీడ్ జయంట్.

ఎ) 1 మాత్రమే సరైంది బి) 1, 2 మాత్రమే

సి) 1, 2, 3 సరైనవే డి) ఏదీ సరికాదు

**38.** అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఎప్పుడు?

ఎ) అక్టోబరు 11 బి) నవంబరు 11 సి) డిసెంబరు 11 డి) జనవరి 11

**39.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన రోహింగ్యాల సమస్య ఏ దేశానికి సంబంధించింది?

ఎ) పాకిస్థాన్ బి) ఇండోనేషియా సి) శ్రీలంక డి) మయన్మార్

**40.** దేశంలో తొలి హైస్పీడ్ రైలు ప్రాజెక్టును ఏ మార్గంలో చేపట్టారు?

ఎ) అహ్మదాబాద్ – దిల్లీ

బి) బెంగళూరు – చెన్నై

సి) అహ్మదాబాద్ – ముంబయి

డి) బెంగళూరు – హైదరాబాద్

**41.** ప్రపంచంలోనే అత్యాధునిక, తొలి హ్యూమనాయిడ్ (మానవరూప) రోబో అయిన 'సోఫియా' సృష్టికర్త?

ఎ) విలియం జాక్ బి) డేవిడ్ హాన్సన్

సి) నాథన్ కింగ్ డి) జెఫ్రీ జాక్సన్

**42.** 2017 సంవత్సరానికి దేశ అత్యున్నత సాహితీ పురస్కారమైన జ్ఞానపీఠ్ అవార్డును ఏ భాషా రచయిత్రి అయిన కృష్ణ సోబతికి ప్రదానం చేశారు?

ఎ) గుజరాతీ బి) ఒరియా సి) హిందీ డి) మలయాళం

**43.** 2017, నవంబరులో 20వ బాలల అంతర్జాతీయ చలన చిత్రోత్సవాన్ని ఎక్కడ నిర్వహించారు?

ఎ) బెంగళూరు బి) చెన్నై సి) దిల్లీ డి) హైదరాబాద్

**44.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) ఆస్ట్రేలియన్ ఓపెన్ – 2018 పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) గెలుచుకున్నాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను కరోలినా వోజ్నియాకి (డెన్మార్క్) నెగ్గింది.

2) ఆస్ట్రేలియన్ ఓపెన్ – 2018 టైటిల్ రోజర్ ఫెదరర్ కెరియర్‌లో 25 వ గ్రాండ్‌స్లామ్ టైటిల్.

ఎ) 1 మాత్రమే సరైంది  బి) 2 మాత్రమే సరైంది

సి) 1, 2 సరైనవే  డి) ఏదీ సరికాదు

**జవాబులు**

**1–డి; 2–ఎ; 3–ఎ; 4–బి; 5–ఎ; 6–డి; 7–ఎ; 8–బి; 9–డి; 10–డి; 11–బి; 12–బి; 13–బి; 14–ఎ; 15–సి; 16–డి; 17–సి; 18–డి; 19–బి; 20–సి; 21–ఎ; 22–బి; 23–బి; 24–సి; 25–డి; 26–డి; 27–డి; 28–సి; 29–డి; 30–ఎ; 31–డి; 32–సి; 33–సి; 34–డి; 35–డి; 36–బి; 37–సి; 38–ఎ; 39–డి; 40–సి; 41–బి; 42–సి; 43–డి; 44–ఎ.**

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net